క్లుప్తంగా

ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ: గణేశ్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ మంటప నిర్వాహకులకు సూచించారు. బుధవారం పట్టణంలోని పలు మంటపాలను ఏఎస్పీ శేషాద్రినిరెడ్డితో కలిసి సందర్శించారు. 16న జరిగే నిమజ్జనోత్సవానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవం

సిరిసిల్లటౌన్: జిల్లాలో ఈనెల 17న ప్రజాపాలన దినోత్సవం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు.ఈమేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఇంటర్‌లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

వేములవాడఅర్బన్: పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలోని మానాల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ తెలిపారు. ఈనెల 12 నుంచి 15వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. బైపీసీలో 40, ఎంపీసీలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 8333925401 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పంట పొలాల సందర్శన


రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

గంభీరావుపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న పంట పొలాలను జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు బుధవారం సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలతో తెగుళ్లు, చీడపీడల నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. వర్షాలు తగ్గే వరకు ఎరువులు, క్రిమిసంహారక మందులు స్ప్రే చేయవద్దన్నారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు ముకుంద కుమార్, మల్లారెడ్డి, సురేందర్, రైతులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



తంగళ్లపల్లి: మండలంలోని బస్వాపూర్ రెడ్డి సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఆలూరి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ముత్తంగి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్తంగి హనుమంతరెడ్డి, కోశాధికారిగా యేళ్ల మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా నాయకుడు సత్తు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, కూర శంకర్ రెడ్డి, ముత్తంగి సత్తిరెడ్డి, మధు రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పోక్సోచట్టంపై అవగాహన

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసులు పోక్సోచట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బోయన్న గారి నారాయణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాడూరి సంపత్‌కుమార్, మారెపల్లి రాజు, కొమురయ్య, నారాయణ, కవిత, విజయశ్రీ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పోక్సోచట్టంపై ఎస్సై రమాకాంత్ అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు. ప్రతీ విద్యార్థి పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కిట్లపై అవగాహన

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని మానేరు వాగు కల్లు మండువా వద్ద బుధవారం గౌడ నాయకులు మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, జవ్వాజి ప్రభాకర్ గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్ల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బండి సత్తయ్య గౌడ్, సుద్దాల కరుణాకర్ గౌడ్, నేరెళ్ల నర్సింగం గౌడ్, కందుకూరి రామగౌడ్, సుద్దాల శ్రీనివాస్, కొండన్నపేట నాంపెల్లి, రంగు ప్రసాద్, ఆంజనేయులు,కొండయ్య, గీత కార్మికులు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.




కల్వర్టు తెగి.. రాకపోకలకు ఇబ్బంది

వీర్నపల్లి : మండలంలోని వన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శంకర్ నాయక్‌తండా, రెడ్డినాయక్ తండావాసులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తండాల సమీపంలోని రామలక్ష్మణకుంట నిండటంతో మత్తడి ప్రవాహానికి రెండు కల్వర్టులు తెగిపోయాయి. ఏదైనా అత్యవసర సమయంలో ఆస్పత్రికి గాని, చదువుకునేందుకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు చేపట్టి కల్వర్టులను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


కోనరావుపేట: నిజామాబాద్‌లో టీషర్టులు అందిస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి


ముస్తాబాద్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై గణేశ్

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్జీఎఫ్ క్రీడాపోటీలను బుధవారం ఎస్సై శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. మొదటి రోజు బాలికలకు వాలీబాల్, కబడ్డీ, పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు టీషర్టులు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు షాబొద్దీన్, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేశం, ఎస్సై రామచంద్రంగౌడ్, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ మంగ, గ్రామ నాయకులు నాగరాజురెడ్డి, ప్రభాకర్, మధు, లంబ రాజు, గంప సంతోష్, దుర్గం మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఎస్సై గణేశ్ అన్నారు. మండలకేంద్రంలో ఎస్జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఖోఖో,కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బాలికలు ప్రతిభ చాటారు. ఎస్జీఎఫ్ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నోడల్ ఆఫీసర్ రాజిరెడ్డి, కాంప్లెక్స్ ఇంచార్జీ రాధాకిషన్‌రావు, మాజీ జెడ్పీటీసీ నర్సయ్య, మాజీ ఎంపీటీసీ రాజు, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలస్థాయి ఎస్జీఎఫ్ ఎఫ్ బాలుర క్రీడా పోటీలు గాలిపెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను హెచ్‌ఎం పావని మండల నోడల్ అధికారి హెచ్‌ఎం సీహెచ్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి నర శ్రీనివాస్ రెడ్డి, మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ పీడి సంపత్ రావు, ఫిజికల్ డైరెక్టర్లు సానబాబు రాధా రాణి రాజు సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడాపోటీలను మండల విద్యాధికారి దూస రఘుపతి ప్రారంభించారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి హెచ్‌ఎం శంకర్ నారయణ, స్పోర్ట్స్ కన్వీనర్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికలకు ఆటలపోటీలు ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పీడీలు భాను, స్వర్ణరాణి, కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు హమీద్, నాయకులు రాజుగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే లక్ష్యం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

చందుర్తి: మహిళల భద్రతే షీటీం లక్ష్యమని షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై ప్రియాంక అన్నారు. బుధవారం షీటీం, ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో సనుగుల, లింగంపేట, ఎన్గల్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు, మహిళలు ఈవ్ టీజింగ్‌కు గురైతే షీటీంకు సమాచారం అందించాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సోచట్టంపై వివరించారు. చందుర్తి పో లీస్‌స్టేషన్ ఏఎస్సై బాపు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, ఉన్నత పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


కదిరె నర్సవ్వ

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటకు చెందిన కదిరె నర్సవ్వ (52) అదృశ్యమైందని పోయిందని కుటుంబ సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత సోమవారం ఇంట్లోంచి వెళ్లిన నర్సవ్వ తిరిగి ఇంటికి రాలేదని, బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో గాలించినా ఆచూకీ లభించలేదన్నారు. ఆచూకీ తెలిస్తే 9441217115 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

సిరిసిల్లలో మరో వ్యక్తి..


గంగాధర్

సిరిసిల్ల క్రైమ్: సిరిసిల్ల పట్టణం సుందరనేగర్‌కు చెందిన కోడం గంగాధర్ (53) బీడీ కంపెనీ నడుపుతూ జీవన సాగిస్తున్నాడు. ఈనెల 1న ఇంట్లోంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగిరాలేదు. కుమారుడు కోడం ప్రేమ్‌సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణ తెలిపారు.

గణేశ్‌నగర్‌లో బాలుడు...

గణేశ్‌నగర్‌కు చెందిన చాట్ల సుశాంక్ (17) స్థానిక సహస్ర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రాత్రి ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో చాట్ల రచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణ తెలిపారు.


ఎల్లారెడ్డిపేట: పూజలు చేస్తున్న నాయకులు


బోయినపల్లి: వినాయకుడి వద్ద దీపాలంకరణ

కొనసాగుతున్న గణేశ్ నవరాత్రోత్సవాలు..

చందుర్తి/ కోనరావుపేట/బోయినపల్లి/తంగళ్లపల్లి/ఎల్లారెడ్డిపేట/ రుద్రంగి/గంభీరావుపేట/ వీర్నపల్లి: సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండలాలు, ఆయా గ్రామాల్లో వినాయక మండపాల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు, కుంకుమపూజలు నిర్వహించారు. బోయినపల్లి మండలం తడగొండలో వినాయక మండపంలో మహిళలు శ్రీవారి శంఖు చక్రం, శివలింగం ఆకారంలో అలంకరించిన దీపాలు ఆకట్టుకున్నాయి

సంక్షిప్త వార్తలు

● **కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్**

వేములవాడ: బీఆర్‌ఎస్‌కు చెందిన వేములవాడ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ జడల లక్ష్మి, ఆమె భర్త జడల శ్రీనివాస్ దాదాపు 100 మంది కార్యకర్తలతో బుధవారం విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

● **సన్మానం**

వేములవాడ: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన తోట రాజు 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘనంగా సత్కరించారు. సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని, ప్రతి ఒక్కరూ సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. వేములవాడ ప్రధాన బస్టాండ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకురావాలన్నారు.

● **15న నియామక పరీక్ష**

ఇల్లంతకుంట: చౌకధరల దుకాణాల్లో రేషన్ డీలర్ల నియామకానికి ఈనెల 15న సిరిసిల్లలోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో రాతపరీక్ష నిర్వహించనున్నట్లు మండల రెవెన్యూ అధికారి ఫారూక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గాలిపెల్లి, ఆరెపల్లి, పత్తికుంటపల్లి, గొల్లపల్లి ,గ్రామాల్లోని ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల్లోని డీలర్ పోస్టులకు 33 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో హాల్‌టికెట్లు ఉంచినట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని నూతన రేషన్ దుకాణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం హాల్ టికెట్లు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ మారుతి రెడ్డి తెలిపారు. మండలంలో 2 రేషన్ దుకాణాలకు 34 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈనెల 15న పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

● **అన్నపూర్ణలో 2.71 టీఎంసీలు**

ఇల్లంతకుంట: మండలంలోని అన్నపూర్ణ ప్రాజెక్టులోకి బుధవారం మిడ్ మానేరు నుంచి 6,400 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ఇక్కడి నుంచి 6,600 క్యూసెక్కుల నీటిని సిద్దిపేటలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కాగా అన్నపూర్ణ ప్రాజెక్టులో 2.71 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

● **కళాకారుల సమావేశం**

వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడారు. నేరెళ్ల తిరుమల్‌గౌడ్, బొజ్జ కనుకయ్య, నీలం శ్రీనివాస్, దేవయ్య, బొద్దు రాములు, శ్రీనివాస్, హన్మండ్లు, లక్ష్మీనారాయణ, శంకరయ్య, శంకర్, రవి, రాజేశం తదితరులున్నారు.

● **గుంతలు పూడ్చిన అధికారులు**

తంగళ్లపల్లి: లక్ష్మీపూర్-తంగళ్లపల్లి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయం కాగా ప్రయాణం నరకప్రాయంగా మారింది. మూడు నెలలక్రితం «గుంతల రోడ్డుతో అవస్థలు అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన రోడ్లు భవనాల శాఖ అధికారులు గుంతలను మొరంతో పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

● **భర్త ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిర గ్రామానికి చెందిన ఉత్తర్ల రేణవ్వ తన భర్త ఉత్తర్ల రాజేందర్ (45) ఆచూకీ తెలపాలని కోరుతూ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రోజు మాదిరిగానే మేస్త్రీ పనిచేసే తన భర్త గత జూన్‌లో పనికోసం సిరిసిల్ల వెళ్లాడని, ఇప్పటి వరకు తిరిగి రాలేదని పేర్కొంది. తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొంది. గతంలోనూ తన భర్త రెండు, మూడునెలల తర్వాత తిరిగి ఇంటికొచ్చేవాడని తెలిపింది. మూడునెలలు గడుస్తున్నా ఆచూకీ తెలియడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

● **ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

ఎల్లారెడ్డిపేట: ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న హెచ్‌ఎం కృష్ణహరి, ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, శోభారాణిని మండలకేంద్రంలోని ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ స్థాయి సమావేశంలో సన్మానించారు. ఎస్టీయూ మండలాధ్యక్షుడు గోపి, ప్రధాన కార్యదర్శి జడల ప్రశాంత్, హెచ్‌ఎం మనోహరాచారి పాల్గొన్నారు.

● **కార్యవర్గం ఎన్నిక**

ముస్తాబాద్: పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నికలను ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుమ్మడి బాలకిషన్, ప్రధాన కార్యదర్శిగా లచ్చిగారి శివశంకర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పండ పద్మ, కార్యదర్శిగా స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

● **మహిళా సంఘం స్థలంపై విచారణ**

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌లో స్వశక్తి మహిళా సంఘం స్థలంపై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం విచారణ జరిపినట్లు తహసీల్దార్ సురేశ్ తెలిపారు. 12 గుంటల స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించామన్నారు. మహిళల అభిప్రాయాలను నమోదు చేశామన్నారు. స్థలంపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎవరు వివాదాలకు వెళ్లవద్దని తహసీల్దార్ సూచించారు. ఆర్‌ఐ రఘు తదితరులున్నారు.

● **మాలల ఐక్యవేదిక అధ్యక్షుడిగా నర్సయ్య**

కోనరావుపేట: మండలంలోని నాగారం మాలల ఐక్యవేదిక అధ్యక్షుడిగా బాస నర్సయ్య ఎన్నికైనట్లు మండలశాఖ కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా మ్యాకల స్వామి, కోశాధికారిగా మ్యాకల సిద్ధయ్య, బూర అశోక్, మ్యాకల రమేశ్, సలహాదారులుగా బాస శ్రీనివాస్, మ్యాకల రాజయ్య, బాబు, ప్రశాంత్ ఎన్నికయ్యారు.

● **పాఠశాలల్లో ఫాగింగ్**

వీర్నపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో జిల్లా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ భూక్యా మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

● **లడ్డూ ప్రసాదం వితరణ**

గంభీరావుపేట: మండలకేంద్రంలోని వినాయక మండపాలకు గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథిశర్మ సొంత ఖర్చులతో లడ్డూ ప్రసాదాన్ని వితరణ చేశారు. దాదాపు 70 మండపాలకు వెళ్లి పూజలు చేసి లడ్డూలు నిర్వాహకులకు అందించారు.

● **తహసీల్దార్‌కు వినతి**

ఎల్లారెడ్డిపేట: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపిన అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్, ఎడ్ల సందీప్, చంటి నర్సయ్య, కొర్రి అనిల్, కడగొండ అంజయ్య, రామిండ్ల సూర్యం తదితరులున్నారు.

ముస్తాబాద్: ఎస్సీ వర్గీకరణతో మాలలు ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని మాల దళితసంఘాల నాయకులు అన్నారు. మండలకేంద్రంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నాయబ్ తహసీల్దార్ భూపేశ్‌కు వినతిపత్రం అందజేశా రు. ఇక్కడ భూమరాజం, కరుణాకర్, అనిల్, భాస్కర్, రాజు, లక్ష్మణ్, పిట్ల చంద్రం తదితరులున్నారు.



కోనరావుపేట: మండలంలోని కనగర్తి రెండోవార్డులో కాలనీలో పిచ్చిమొక్కలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమలు వృద్ధిచెంది ప్రజలు డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయి. రోగాలబారిన పడకుండా వెంటనే అధికారులు స్పందించి వార్డులోని పిచ్చిమొక్కలు తొలగించాలి.

–వంగపెల్లి భూపతి

సంప్రదించాల్సిన అధికారి : కవితారెడ్డి, కార్యదర్శి, ఫోన్ నెంబర్: 8688709971

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

గ్రామాభివృద్ధిలో భాగస్వాములుకావాలి


రాములును సన్మానిస్తున్న తహసీల్దార్, గ్రామస్తులు

చందుర్తి: గ్రామాభివృద్ధిలో భాగస్వాములుకావాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి గ్రామపంచాయతీకి అదే గ్రామానికి చెందిన మోతే రాములు అనే ఎన్‌ఆర్‌ఐ రూ.3.60లక్షలతో వైకుంఠ రథాన్ని తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామస్తుల సమక్షంలో బుధవారం అందజేశారు. అనంతరం అధికారులు, గ్రామస్తులు ఎన్‌ఆర్‌ఐ రాములును ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో నటరాజ్, మాజీ సర్పంచ్ గొట్టె ప్రభాకర్, చందుర్తి సింగిల్ విండోచైర్మన్ శ్రీనివాస్, నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పులి సత్తయ్య, లింగాల మల్లయ్య, పొంచెట్టి రాకేశ్, సిర్రం తిరుపతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



తంగళ్లపల్లి: మండలంలోని అంకుషాపూర్ గ్రామం నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని మంగళవారం రాత్రి పట్టుకున్నట్లు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, తంగళ్లపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు. పది క్వింటాళ్ల రేషన్ బియ్యం తోపాటు వాహనాన్ని సీజ్‌చేసి స్టేషన్‌కు తరలించారు. బియ్యం తరలిస్తున్న తంగళ్లపల్లికి చెందిన సరుగు బాలయ్యపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. అలాగే బియ్యం కొనుగోలు చేస్తున్న జిల్లెల్లకు చెందిన పాండు అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

ఇల్లంతకుంట: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శశికళ, ఎంపీవో వాజిద్ అన్నారు. మండలకేంద్రంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గ్రామంలోని ఇందిరమ్మకాలనీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి అవివేకానంద చౌరస్తా వర కు, తదిత ఏరియాల్లో పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు.

మటన్ విక్రయంపై వాగ్వాదం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో చికెన్, మటన్ సెంటర్ నిర్వాహకుడు జావిద్‌ను మటన్ విక్రయించొద్దంటూ ఆరెకటిక కులస్తులు, మటన్ విక్రయదారులు బుధవారం అడ్డుకున్నారు. మటన్ విక్రయించడం తమ కులవృత్తి అని, ఇతరులు విక్రయించి తమ ఉపాధిని దెబ్బకొట్టొద్దన్నారు. వెంటనే విక్రయాలను నిలిపివేయాలని హెచ్చరించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ విషయమై ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్సై రమాకాంత్ కౌన్సెలింగ్ ఇచ్చారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	09	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	05	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	07	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	11	672
పార్వతీపురం సాధారణ	10	336

- వేములవాడ

82 శాతం సర్వే పూర్తి


మాట్లాడుతున్న ఆర్డీవో రాజేశ్వర్

వేములవాడఅర్బన్: బూత్ స్థాయి అధికారులచే ఇంటింటి సర్వే 82 శాతం పూర్తయిందని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. బుధవారం వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో నిర్వమించిన సమావేశంలో మాట్లాడారు. మృతిచెందిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల తొలగింపుపై వివరించారు. కమిషనర్ సంపత్‌రెడ్డి, తహసీల్దార్ మహేశ్‌కుమార్, డీటీ శ్రవణ్, పార్టీల ప్రతినిధులు నరేందర్, నిత్యనందరావు, రామస్వామి, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్ట్ చేయొద్దు


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట: ప్రజలు మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టొద్దని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మండలకేంద్రంలో బుధవారం విలేకరులతో మా ట్లాడారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హెచ్ఐవీ, టీబీ వ్యాధులపై అవగాహన

బోయినపల్లి: మండలకేంద్రంలోని ధరిత్రి గ్రామైక్య సంఘం, పద్మసాని సొసైటీ లింక్ వర్కర్ ప్రియాంక ఆధ్వర్యంలో హెచ్ఐవీ, టీబీ, వ్యాధులపై బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధుల లక్షణాలు, జాగ్రత్తల గురించి వివరించారు. గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు సంగీత, కార్యదర్శి మమత, కోశాధికారి మాలతి, ఎస్‌హెచ్‌జీ ప్రతినిధులు 30 మంది పాల్గొన్నారు.

కాలినడకన 'బతుకు బాట'



వేములవాడరూరల్: నెత్తిన ముల్లె.. చంకలో పాప కాలిబాటన నాలుగు గ్రామాలు తిరుగుతూ చిరు వ్యాపారం చేసుకుంటున్న ఈ మహిళ పేరు మౌనిక. ఐదో తరగతి చదువుకుంది. కోనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన ఆమె భర్తతో వేములవాడలో చిరువ్యాపారం చేసుకుంటోంది. ఏడాదిలో మూడునెలలు ఇంటి వద్ద, మిగతా 9 నెలలు గ్రామాల్లో గుడారాలు వేసుకుని చిరువ్యాపారాలు చేసుకుంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు నాలుగు నెలల పసిపాపతో రోజూ నాలుగు గ్రామాలు తిరుగుతున్నట్లు ఆమె తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తూ వచ్చిన కొద్దిపాటి లాభంతో ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నట్లు తెలిపింది. భర్త మరో వ్యాపారం చేసుకుంటూ వేములవాడ గ్రామ శివారులో గుడారాలు వేసుకుని కుటుంబాలను పో షించుకుంటున్నారు. బ్యాంకులు కూడా తమలాంటి వారికి ఆర్థిక ప్రోత్సాహం అందిండం లేదని వాపోయింది.